# Visit of Foreign Minister of Greece to India (March 22-23, 2022)

March 22, 2022

---

# గ్రీస్ విదేశాంగ మంత్రి భారత పర్యటన (మార్చి 22-23, 2022)

మార్చి 22, 2022

విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ ఆహ్వానం మేరకు, గ్రీస్ విదేశీ వ్యవహారాల మంత్రి గౌరవనీయ శ్రీ నికోస్ డెండియాస్ 2022 మార్చి 22-23 తేదీల్లో భారత్‌లో అధికారిక పర్యటన జరపనున్నారు. విదేశాంగ మంత్రి డెండియాస్ భారత్‌లో చేపడుతున్న మొట్టమొదటి పర్యటన ఇది.

భారత్ మరియు గ్రీస్, ఘనమైన గత చరిత్రతో పెనవేసుకున్న సన్నిహిత మరియు స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉన్నాయి. ఇరుమరు మంత్రులు తమ ద్వైపాక్షిక సంబంధాల యొక్క సమగ్ర సమీక్షను నిర్వహిస్తారు అలాగే పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై కూడా చర్చిస్తారు. పర్యటించే ప్రముఖులు గౌరవనీయ భారత రాష్ట్రపతిని కూడా కలుస్తారు.

గతేడాది ఈఏఎం ఏథెన్స్ పర్యటనకు కొనసాగింపుగా గ్రీస్ విదేశాంగ మంత్రి పర్యటన చోటుచేసుకుంటోంది. ఇలా ఒరికొకరు పర్యటనలు జరుపుతుండటం అనేది భారత్ మరియు గ్రీస్ మధ్య నెలకొన్న బహుముఖ సంబంధాలను సుస్థిరం చేసుకోవడానికి అలాగే మరింత బలోపేతం చేసుకోవడానికి దోహదం చేస్తుంది.

**న్యూఢిల్లీ**
**మార్చి 22, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.